




శతకాలు

భక్తి,జ్ఞాన,నీతి

ద్వారకాపతి శతకము




సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050014446

SaiReal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

ద్వారకాపతి శతకము.

ఇది

విశాఖపట్టణముజిల్లా, బొబ్బిలితాలూకా, అజ్జాడవాస్తవ్యులగు

శ్రీమదాదిభట్ల శ్రీరామమూర్తి కవిచే

రచింపఁబడి

కృష్ణా జిల్లా కైకలూరుతాలూకా శోభనాద్రిపురం అగ్రహారవాస్తవ్యులగు

బ్ర. శ్రీ కాశీనాథుని సుబ్బారావుగారి

ద్రవ్య సహాయమున

బెజవాడ ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాలయందు

కుందా లక్ష్మీనరసయ్యచే

ముద్రించి ప్రచురింపఁబడియున్నది.

1942

మొదటికూర్పు 500 ప్రతులు

[వెల 0-4-0

పీఠిక

బ్రహ్మశ్రీ ఆదిభట్ల శ్రీరామమూర్తిగారిచేత రచింపఁబడిన శ్రీ మద్రామాయణ గీతమాలికలు అందందు చదివితిని. ధార అనర్గళముగా నున్నది. ఇంత గ్రంథములు ఒకటి రకారప్రాసము, ఒకటి మకారప్రాసముతోఁ గుంటు లేకుండ, రసము చెడకుండ వ్రాయుట, సామాన్యులు చేయలేని పని. దీని కెంత యోపిక కావలయునో భగవంతుని కెఱుక. అందులో నాద్యంతము నొక్కఁడే మొక్కవోని మధువాహినిగాఁ బ్రసరింపఁ జేయుట పూర్వపుణ్య విశేషము. వీరి రామాయణ కీర్తనలు రమ్యాతిరమ్యములు. సుబ్రహ్మణ్య కవి యధ్యాత్మరామాయణమునకు వన్నె పెట్టిన ట్లున్నవి. ఇది గాక వీరి యితర గ్రంథములును, గీతాకావ్యము, నారాయణ శతకమును, వీరి పాండిత్యము, గడుసుందనము, ప్రతిభను వెల్లడించుచున్నవి. వీరు క్రమాంతస్వాధ్యాయులు, అమోఘ జ్యోతిషపాండిత్యము కలవారు. ఏతాదృశగుణగరిష్ఠులు భగవత్కృపాపాత్రులు. వీరు గుండెకు సూటిగా మాటాడుదురు. అట్టి ప్రకృతి స్వామికి దగ్గఱగా నున్నది. ఇందొక్క యక్షరమును అతిశయోక్తి కాదు.

విశ్వనాథ సత్యనారాయణ,

బెజవాడ.

13—3—42.

ద్వారకాపతి శతకము

ఉ॥ శ్రీరమణీమనోహర! వి♦శేషకృపాకర! యాదవాన్వయో
దారపయోధిశీతకర! ♦ దానవదూర! వినమ్రదాసమం
దార! మదాంధ చైద్యముఖ♦దర్పకుఠార! కళిందనందినీ
తీరవిహార! గోపవర♦ధీర! వశీకర! ద్వారకాపతీ.

ఉ॥ విఘ్నములేకమత్కృతి, వి♦వేకులు సంతసమొందియుండ, ని
ర్విఘ్నముగాసమాప్తినెఱ♦వేర్పఁగణాధిపుమ్రొక్కి కొల్తు, శ్రీ
నిఘ్న మదీయవాంఛితము♦నెమ్మిని దీర్చి కృతార్థుఁజేసి, శ
త్రుఘ్న! మహాత్మ! నన్నుఁబరి♦తుష్టుని సల్పవె, ద్వారకాపతీ.

చ॥ కరముల నాలుగింట, వర♦కంజముఁ బొత్తము నక్షమాల సం
బరముగ వీణఁ దాలిచి, శు♦భమ్ముగఁ బాటను బాడు వాణి ని
బ్బరముగ నాదునాల్క ని♦లువంగ భజించెద, మంచిపల్కులం
దొరలిచి, సన్నుఁబ్రోచి, పరి♦తుష్టుని జేయఁగ ద్వారకాపతీ.

చ॥ చతురకవిత్వసంస్కృతవి♦శారదు నాదికవీంద్రు నెంచి స
న్మతిఁదలపోసి, వ్యాసునిఁగ్ర♦మమ్ముగ గొల్చుచుఁ గాళిదాసు భా
రతకవులందలంచి, మదిఁ♦బ్రౌఢులఁ బోతనముఖ్యులందఱిన్
స్తుతులొనరించి వేడెద, వ♦సుంధర నే నిను ద్వారకాపతీ.

చ॥ అల సిరిలచ్చి తేండ్లన మ♦హాత్ములు, జ్ఞానులు, నాదు తల్లిదరి
డ్రులకు నమస్కరింపుచు, ని♦రూఢిగ మద్గురు సేవ సల్పి యు
జ్జ్వలమగుభక్తి నాకిడ ధ్రు♦వమ్ముగఁ గోరి మదాత్మశుద్ధి ని
శ్చలమగు బుద్ధి నిన్ గొలుతుఁ♦జక్కఁగ నాకిడు ద్వారకాపతీ.

ఉ॥ రాజిత కీర్తిశాలి, ముని♦రాజు కృపారసవార్ధి, యాభగ
ద్వ్యాజయమీంద్రుఁడయ్యనఘు♦వంశమునంజనియించె,విద్వనం
భోజభవుండొ నాఁగ నుతిఁ♦బొందిన రామయ లక్ష్మిభర్త ని
ర్వ్యాజుఁడుమత్పితామహుఁడు♦త్యాగియుదారుఁడు ద్వారకాపతీ

ఉ॥ ధీయుతుఁడౌచు లక్ష్మయను♦దివ్యపదంబునఁగూడి యొప్పినా
రాయణుఁడన్న పేరున వి♦రాజిలువాఁ డవధాని శ్రీయుపా
ధ్యాయుల వేంకటార్యునకుఁ♦దత్సతి సుబ్బమకుందనూజతా
త్యాయనిసాటిపాపమయుఁ♦దల్లియుఁ దండ్రియు ద్వారకాపతీ.

ఉ॥ వేఁడుచు నున్నవాఁడ నినుఁ♦వేయువిధమ్ముల నన్ను బ్రీతిఁ గా
పాడుము రామమూర్తి యను♦ వాఁడ భవత్పదసేవకుండ నీ
వాఁడను నీవె నాకెపుడు♦బాపని నమ్మిక నున్నవాఁడ న
ఙ్జాడపురీనివాసకుఁడ ♦ సాధువిధేయుఁడ ద్వారకాపతీ.

ఉ॥ పూనిక నీకుఁ బద్యశత♦మున్ రచియించి యొసంగ దాని స
మ్మానముతోడ లోననను♦మానము మాని పరిగ్రహించియా
భానుని శేశతారముగ ♦ బాలన సేయు మనశ్వరాయువుం
బూని వెలుంగునట్లు పరి♦పూర్ణకృపం గని ద్వారకాపతీ.

చ॥ నలువయి సృష్టి సల్పితి జనార్దను పేరిటఁ బెంచుచుంటి వీ
వలరఁగఁ జంద్రశేఖరుఁడ♦వై నశియింపఁగఁబుచ్చుచుంటి ని
ర్మలముగ మూఁడు పేరులఁ గ్ర♦మమ్ముగ వృత్తులఁ బొందియుంటి ని
శ్చలముగఁ గాంచ నొంటివగు♦సామివి నీవెగ, ద్వారకాపతీ.

చ॥ సరసిజసూతి వేదములఁ♦జౌర్యతఁ గైకొని సోమకుండు ము
ష్కరుఁడయి వార్ధిడాఁగ మొల♦సారసగర్భుఁడిడంగ నీవు ని

బ్బరమగు మీనరూపమున ♦ వారిధిఁ జొచ్చి సురారిఁ ద్రుంచి సం
బరముగఁ బ్రౌనుడుల్ వడసి ♦ బ్రహ్మకొసంగితి ద్వారకాపతీ.

ఉ॥ గ్రానము మందర మ్మసుర ♦ కాండము వేల్పులు పట్టి వార్ధి సం
భావనఁ ద్రచ్చఁ బర్వతము ♦ భారముగాఁగ విడంగ వారలున్
నీవును గూర్మరూపమున ♦ నెమ్మి గిరిన్ భరియించి తేల్చి యా
దేవగణాన కీ విడితి ♦ తేకువ నా సుధ ద్వారకాపతీ.

చ॥ కుటిలుఁడు హేమలోచనుఁడు ♦ కుంభినిఁ జాపఁగఁ జుట్టిపట్టియు
త్కటుఁడయిపోవుచో నమర ♦ కాండము నీకడ మొఱ్ఱవెట్టఁగాఁ
గిటివయి కోఱలం బెనచి ♦ కేశవ యాహవ మాచరించి యా
కుటిలుని ద్రుంచి నీవపుడు ♦ క్షోణిని నిల్పితి ద్వారకాపతీ.

ఉ॥ నీదగు పాదభక్తిని జ ♦ నింపక మున్పటినుండి కొల్వఁ బ్ర
హ్లాదు హిరణ్యకశ్యపుఁడు ♦ రచ్చల కెక్కుచు బాధవెట్ట స
మ్మోదుఁడవౌచు బాలకుని ♦ మోదమున న్బాలయింప నెంచి పె
ల్లాదట దైత్యుఁ దున్మి దను ♦ జార్భకుఁ బ్రోచితి ద్వారకాపతీ.

చ॥ అడిగితి వామనుండ వయి ♦ యా బలి మూఁడుపదాల నేల న
ప్పుడె వడిఁ గుబ్జరూపువిడి ♦ భూమి నొకడ్గునఁ గొంచు వేఱొ
క్కడుగున మిన్నుఁ గైకొని త్రి ♦ కాళుఁడవౌచు మూఁడవడ్గునా
యెడ బలి మస్తమందిడి ర ♦ హింబలిఁ ద్రొక్కితి ద్వారకాపతీ.

చ॥ పరశువు కేలఁ బూని నర ♦ పాలుర నిర్వదియొక్కసారి సం
హారణ మొనర్చి నల్లను స ♦ యమ్ముగఁ బైతృకతృప్తి సల్పియు
త్తతి భృగురామదాతవయి ♦ ధాత్రిని గశ్యపమౌని కిచ్చి సు
స్థిరతరకీర్తిఁ గాంచితివి ♦ చెప్పెడి దెయ్యది ద్వారకాపతీ.

ఉ॥ రావణ కుంభకర్ణముఖ ♦ రాక్షసబాధల కోపలేక, యా
దేవగణమ్ము నిన్ను విను♦తింపఁగ నంతఁ గృపాంబురాశివై
భూవరుఁడై నపక్తిరథు♦పుత్రుఁడవై జనియించి, రాముఁడ
న్నీవు దశాస్యముఖ్యులవ♦నిం బడగూల్చితి ద్వారకాపతీ.

చ॥ అల వసుదేవుచే జనన♦మందుచు రోహిణి కల్ల దేవకీ
లలనకు ముద్దుఁజూపుచు వి♦లాసములన్ బలరామకృష్ణులై
యలరుచు మేనులందున సి♦తాసితవర్ణములందు నొంటివై
యిలభర మెల్ల మాన్చి రిపు♦హీనను జేసితి ద్వారకాపతీ.

చ॥ మతములపాడి వీడి పలు♦మాయ లొనర్చి యనేకరీతులై
శ్రుతిగతులం జరింపక వ♦సుంధరఁ జూడఁగ నెల్లవారు దు
ర్మతులయియుండియుండియప♦మార్గములంజరియింపబుద్ధియా
క్షితి వెలయంగఁ బాడిపరి♦శీలన నిల్పితి ద్వారకాపతీ.

చ॥ కలియుగమైన వెన్క నృప♦కాండము దొంగలరీతిగాను సం
చలనమొనర్చి బాములనొ♦సంగెడివారలఁ దుంపనెంచి ని
ర్మలమగు వెల్ల తేజిని బి♦రానను నెక్కి మహాసి కేల నీ
వలరఁగఁ బూని రాజులన♦యారె వధింతట ద్వారకాపతీ.

ఉ॥ దేవకి గర్భమందు వసు♦దేవునిచే జననమ్ముఁ జెంది సం
భావన పారిజాత మన ♦ భాసురమంగళ వేదశాస్త్ర శో
భావహమైన శాఖల న♦నంత సుఖాళి జనాళి కిచ్చుచుం
జీవనదానకర్తవయి ♦ జీవనమిచ్చెదు ద్వారకాపతీ.

చ॥ సురమణికోర్కెలెన్నొ యిడు♦చున్ సురకోటినిఁ బ్రోచునట్టులీ
శ్వర ! వరదాయకుండ వయి ♦ సర్వచరాచరజీవకోటి నీ

వరయుచు జీవనమ్ముల మ◆హాత్ముఁడవై యిడి కాంతుపీవుమ
ద్వరము నొసంగి భక్తు ననుఁ◆బాలనఁ జేయవె ద్వారకాపతీ.

ఉ॥ వేల్పులగిడ్డి వేల్పుల న◆వీనపు బువ్వలఁ బెట్టిపోచు నా
వేల్పుల వేల్పవౌమవు ప్ర◆వీణుఁడవౌచును నీవు నాగరా
ట్తల్పశయాన! నాకు లలి◆తంబగు నీ పదభక్తి నిచ్చి య
త్యల్పపుఁ గోర్కె భక్తుననుఁ◆దన్పినఁ దప్పటె! ద్వారకాపతీ.

చ॥ అడుగును దాటనీయను మ◆హాత్ముఁడవై ననుఁ బ్రోవకున్న ని
న్వడిగ మదీయభక్తి యను◆పాశము నీదుపదాలకుఁ ముడిన్
జడియక నేను వైవఁగను ◆ సాగు టదెట్లగు నీకు, నీవు ని
య్యెడ నభయమ్ము దానమిడ◆వేనియు నిఁ విడ ద్వారకాపతీ.

ఉ॥ మోదమె నీకు వేదపరి◆పూర్ణులఁ గాంచిన నెంతొ శాస్త్రసం
వాదులఁ జూడ సంతసమె ◆ పండితభాషల విన్ననీవు నా
హ్లాదుఁడవౌదు వింకను వి◆వాదమటన్నను కాలుఁద్రవ్వెదా
కాదను మాట గెల్తువు ప్ర◆కాశతఁ జెందగ ద్వారకాపతీ.

చ॥ కృపణపుబుద్ధిమాని పరి◆కింపుము చెల్లఁగ నాదు ముద్దు, నీ
కపయశమబ్బు ప్రొద్దు, పరి◆హారమొనర్పుము, నీవురద్దు నా
చపలతసద్దు నీవిఁకను ◆ జాలము సేయక కోర్కెదిద్దు, నీ
కృపకును హద్దుఁగాననొక◆యింతయొసంగుము ద్వారకాపతీ.

ఉ॥ పోడిమిదప్పకున్నఁ బరి◆పూర్ణసుఖమ్ములఁ బొందుదంట◆నీ
వాడినమాటఁ దప్పక న◆యమ్ముగు పాడిని చూతువంట తు
న్మాడుచు దుష్టులం జగతి ◆ మాదృశదీనులఁ బ్రోచెదంట వి
న్నాఁడను నీదు భక్తుఁడ న◆సాధునిఁ గావవె ద్వారకాపతీ.

చ॥ నిలువఁగఁ గొంపలేదు మది ♦ నీపదభక్తిని వీడఁబోదు చం
చలతను బొట్టకూటికిని ♦ సంచరణమ్మును సేయ వాదు ని
శ్చలముగ నొక్కతావున వి♦చారములేకను నిన్నుఁగొల్వ ని
ర్మల భవదీయభక్తినిడు♦మా కృపఁ గొల్చెద ద్వారకాపతీ.

ఉ॥ శాస్త్రవశిక్ష సల్పఁగ వి♦చక్షణదక్షుఁడ వౌదు వీవు, నా
క్షాత్రపుఁజిహ్వలొందుచువి♦శాలయశుండవు కావె చూడను
క్షేత్రవరుండ వీవికి వి♦శేషదయాళుఁడ వౌదు వెన్న ని
ద్ధాత్రిని భక్తునన్నొకనిఁ ♦ దన్పుట కష్టమె ద్వారకాపతీ.

చ॥ దనుజుఁడు సర్పరూపమున♦ దాలిచి క్రూరతఁ గాననాంతరం
బునఁ బడియుండి గోపకుల♦భోరున మ్రింగెడునప్డు వారు వే
డినఁ గరుణించునట్టులు గ♦డింది భయార్తుని నన్నుఁగావ ని
న్ననవరతంబుఁగొల్చెద ద♦యామతిఁజూడుము ద్వారకాపతీ.

ఉ॥ జంకక దుష్టులన్న రిపు♦సంఘ మటన్నను నీవెదిర్చి ని
శ్శంకను వారిఁద్రుంతువు వి♦శంకటశక్తిని నాదుశత్రులఁ
బింకములూడునట్టు లతి♦వేగముగా నొనరించి మించి యో
పంకజనాభ! ప్రోచి ననుఁ ♦ బజ్జను జేర్చవె ద్వారకాపతీ.

ఉ॥ గోవుల గోపబాలకుల ♦ గోపికల న్గడుచిచ్చు చుట్టి దే
వా! వడి నిన్ను మొఱ్ఱలిడ♦ వారలఁ గావఁగఁ జిచ్చుమ్రింగి నీ
వావిధి వారిఁబ్రోచితివి♦యట్టులె నా వెతచిచ్చుమ్రింగి త్వ
త్సేవకు నన్నుఁ జొన్పికృపఁ♦జెచ్చెరఁబ్రోవవె ద్వారకాపతీ.

చ॥ కులము పవిత్రమయ్యె యదు♦కుంజర! నీవుదయమ్మునందనీ
వలనయశమ్ము వచ్చె రిపు♦వర్గము నొయ్యనఁ ద్రుంచియుంట వ్యా

కులము నశించె గోవులకుఁ • గోరికవచ్చెడి మేతలెచ్చె వి
ప్రులు పరితుష్టిఁ జెందిరి మొఱుంగులు గల్గుట ద్వారకాపతీ.

ఉ॥ ఏటికి మేనుపెంచ నతి•హీనపు వృత్తుల నల్పి కాటికే
నాటికి నీదుభక్తియు జ•నార్దన! కొల్వఁగ నాకొసంగి యీ
పాటికిఁ ద్వత్పదాబ్జయుగళ•భక్తునిఁ జేరిచి ప్రోవకున్న ము
మ్మాటికి నిన్నువీడను సుమా! దరిఁగాంచక ద్వారకాపతీ.

ఉ॥ లంచముమెక్కు నైజము వి•లాసము నీకది బాల్యమిత్రుఁడై
వంచన లచ్చి సేయఁ దన•పత్నియు బాములఁ బెట్టియడ్కులే
కొంచెము మూటగా ముడిచి•కోమలిపుచ్చగ మూటవిప్పి భ
క్షించుచు నా కుచేలు సిరిఁ•జేర్చుచుఁ బంపవె ద్వారకాపతీ.

ఉ॥ కొంటెతనమ్ముఁ బూనుచును• గూనపయస్సుననుండి నీవు వా
ల్గంటుల గొల్లచేడెల వి•కారపుఁ జేష్టల నల్పునట్టి బల్
తుంటరి జారనాయకుఁడు•దొంగవటంచు వచింత్రు నిన్న హో
వింటిని వేదవాక్యముల • వీడను నిన్నద ద్వారకాపతీ.

ఉ॥ త్రాతవటంట భక్తుల ను•దారమనీషను బ్రోచితంట వి
ఖ్యాతుఁడు విప్రవర్యుఁడగు • కశ్యపమౌనికి భూమినిచ్చి సం
ప్రీతునిఁ జేసియుంటివట•రే నను పోషణఁ జేయలేవె నీ
దాతృత భక్తుపై నెఱప • దప్పౌట నీకెటు ద్వారకాపతీ.

ఉ॥ దొంగలలోన దొంగవయి•తుంటరివౌచును వెన్నదొంగవై
రంగఁడవన్న కీరితి వి•రాజిలు నెట్లగు, నన్నుఁ బ్రోవ స
త్సంగుఁడవౌదు, భక్తు నెడఁ•దామసముంగొని ప్రోవకుండిన
న్భంగమునంది నీయశ మ•వారిని మాయదె ద్వారకాపతీ.

చ॥ సిరికి మగండవౌచుఁ బరి♦శీలన భక్తునిఁ బ్రోవకున్న, నీ
సరసత యెట్లు నిల్చు, జల♦జప్రియకోటిసమాన తేజ! పెక్
సిరులును సంపదల్ మెయివి♦శేషము లెల్లను శాశ్వతమ్ముకో
పరగతి నాకు నీ విదు ను♦పాయముఁ జూపవె ద్వారకాపతీ.

ఉ॥ జారుతనమ్ము కూడదని♦చాటితి వేదములందు, శాస్త్ర సం
స్కారములందు వ్రేఁతలను♦జక్కఁగఁ గ్రీడల దేలియుంట, పిం
జారితనమ్ము కాదె యటు♦సల్పితి, చెప్పఁగఁ బెద్దవౌచు, నా
తీరునఁ జేయఁ బాడియె, ధృ♦తిన్ మది వీడుచు ద్వారకాపతీ.

ఉ॥ దానమొసంగ నిచ్చ పరి♦ధానములీయఁగఁ దృష్టి జ్ఞానసం
ధానమటన్న మోదముని♦దానపుశాంతముసొత్తు కార్య సం
ధానము గానముల్ భవము♦దారగుణంబులు భక్తపాలన
స్థానము లాటపట్లు నను ♦ సాకఁగ లేవటె ద్వారకాపతీ.

చ॥ పరమ పతివ్రతామణుల♦భక్తగణమ్ములఁ బ్రీతి దాపసో
త్కరములఁ బ్రోవనుంటి వని♦కంకణమేలను గట్టికొంటి ని
బ్బరముగ నీవ్రతమ్మున క♦పాయముఁ జెందక భక్తుఁడౌననుం
జిరభవదీయ కీర్తిదరిఁ♦జేరిచి ప్రోవుము ద్వారకాపతీ.

ఉ॥ న్యాయముకాదు నన్ విడన♦నాథునిఁ బ్రోచుటదెంత నీకుఁ బ్రా
ధేయుఁడనౌచు వేడితి వి♦ధేయతఁ జెందుచు నెంతొ నిన్ను శ్రీ
నాయక ! నీకు నియ్యది ఘన♦మ్ముగుఁ గాద టె భక్తుఁ బ్రోవనన్
డాయఁగరమ్ము కీర్తి దృ♦ఢమ్ముగ నీకగు ద్వారకాపతీ.

చ॥ కలను జరించునప్పుడు సు♦ఖమ్ముల వెట్టులు కల్లలౌనొ యా
కలిమియు సౌఖ్యసంతతి జ♦గాన నటే క్షణభంగురమ్ము చం

చలము భవత్పదాబ్జయుగ♦సారవు భక్తియె శాశ్వతమ్ము ని
శ్చలమగు భక్తి నా కిడు ర♦సాస్థలిఁగొల్చెద ద్వారకాపతీ.

ఉ॥ దారముకూర్చు పుష్పములఁదండగలీలఁ వసియించి జీవులం
దారయ నీవె యంతట మ♦హాత్ముఁడవై చరియించి జీవనా
ధారుఁడవౌదు వందరికిఁ♦దప్పక యట్టిడవౌచు నాకు నా
హారము వెట్టకుందువె య♦యారె విరుద్ధము ద్వారకాపతీ.

ఉ॥ సోకులమారి వందుగ్రి, మధు♦సూదన! నీ కపకీర్తి, భక్తిచే
నాకలిఁ దీర్చు భక్తు నన♦యమ్ముగ నీవటు సేయవేని నీ
జోకులు గొల్లచేడియలు ♦ చూచుట కేకద దాల్చియుంట పో
పోకిరివంచు నిన్ననరె ♦ భూమిని భక్తులు, ద్వారకాపతీ.

చ॥ పరుసపుఁజిన్కనాయసము♦పైఁబడనాయసరూపుమారి బం
గరు వెటులౌనొ యట్టులనె ♦ కల్మషముం దెగనాడి వేయ నీ
కరుణ రవంత నాపయిని ♦ గల్గినఁజాలును, దానఁజేసి, నేఁ
గరము పవిత్రముం గొనుచు♦గౌరవమందెద, ద్వారకాపతీ.

ఉ॥ క్రూరుఁడు బాలిశుండు నతి♦కోపుఁడటంచును నన్నునెంచి నా
నేరము లెన్ని వీడినను♦నేర్పరివంచును నిన్నునెంత్రె యా
కూగ్రిరునిఁ గోపిఁబాపి, యదు♦కుంజరప్రోచుటెనీఘనమ్మునిం
డారయశమ్మువచ్చును, దృ♦ఢమ్ముగ నీ కిల ద్వారకాపతీ.

చ॥ వరమిడ దుస్తరమ్ము బహు♦భంగుల భక్తునిమానసమ్ముని
బ్బర మెటులుండునోయనిధ్రు♦వమ్ముగనీవు పరీక్షసల్పి యా
వరమిడుదీవు శాశ్వతమ♦హాయముఁబొందదునిన్నుఁగొల్తుద్వాఁ
చ్చరణములుండ, నీసిరియు♦సంపదలేలను, ద్వారకాపతీ.

ఉ॥ పేదకుఁ బొట్టనిండె, రిపు♦వేదన లెల్లడ నారియుండె ని
మ్మేదినిఁబంటపండెఁగడు♦మేలగుధర్మము హెచ్చుచుండె నిం
డాదరమున్ గ్రహించెను జ♦నార్దనుఁ డీవయి పుట్టియుండ న
న్నీదరిఁ జేర్చికావుము గ♦ణింతును నే నిను ద్వారకాపతీ.

చ॥ శరణని వేడీయుండిన వి♦చక్షణతం గని భక్తుపైని నీ
సరసతఁ జూపవైతివి వి♦శాలయశమ్మెటు లబ్బె నీకు ని
ష్ఠురములువల్కఁగోపముక♦డున్ వహియించెదవీవదెంతొ నీ
యురమది ఱాయియే మొవిన♦యోక్తులకుబ్బవుద్వారకాపతీ.

ఉ॥ శ్లేషలఁ జెల్లు కబ్బము బ♦లే యన విందురు పండితాళి నా
శ్లేషల కిచ్చగించెదరు♦చేడియ లెంతయొ యాజివాద్యసం
ఘోషలవీరులుబ్బెదరు♦గొప్పగయుక్తిమృదూక్తి పద్యసం
భాషల కాలకించెదరు♦బాగుగ లోకులు ద్వారకాపతీ.

చ॥ పరపతి లేద నీదుపద♦భక్తునిఁ బ్రేముడి నేద లచ్చికి
న్వరుఁడవె కాద నా మొఱవి♦నం జెవి కెంతయుఁ జేద సజ్జనా
దరణ మొనర్పరాద వర♦దా! శుభదాయక భవ్యపాద!దు
ర్భరరిపుభేద వేడెదఁ గృ♦పన్ నను గాంచుము ద్వారకాపతీ.

ఉ॥ దీనుల రక్షసల్పఁగఁ బ్ర♦తిజ్ఞ గలాఁడవు ప్రజ్ఞయందు సం
ధానుఁడవౌచు జీవులయ♦థార్థమునం గృపఁ బ్రోచికాతు స
న్మానసమానవీక్షణము♦మాన్యతఁగాంచ నొసంగి నీపద
ధ్యానము నాకు నిచ్చుచు ర♦యమ్మునబ్రోవవెద్వారకాపతీ.

ఉ॥ చర్వితచర్వణమ్ముల వి♦చారము లేమికి భక్తి లేమి నీ
యుర్వినిఁ బుట్టిచచ్చుచున♦యోపచరించెదుకర్మసంఘమున్

గర్వితచిత్తులై సలుపఁ • గాఁదలపోయుచు నుంద్రుగాని యా
సర్వసుఖమ్ములున్ సిరులు • సాటియె భక్తికి, ద్వారకాపతీ

చ॥ చతురుఁడ వౌదుసామమున • సాహసివెన్నఁగదానమందు స
మ్మతమగుభేదమందునస • మర్థుఁడ వెంతయు దండనమ్మునసం
గతిఁ గనిపెట్టి సల్పెదవు • నాల్గు నుపాయములందు నీవెకా
చతురుఁడవన్న పేరు గొన • సాగితి విద్ధర ద్వారకాపతీ.

ఉ॥ మాయలనెంతొ వైరులవ • మానములం బచరింపుచుంట ప్రా
ధేయత నిన్నుఁ జెందెడి వి • ధిం జరియింపుచు భీతివార ల
త్యాయతశ్రద్ధ నీదగుప • దద్వయిభృత్యతఁ గొల్చునట్టులం
జేయుదు వంట నీవు పరి • శీలన సల్పుచు ద్వారకాపతీ.

చ॥ తలలను మార్పొనర్చెదు వి • ధమ్మున కీవతిప్రౌఢుఁడౌచు ను
జ్జ్వలమగు దిట్టవీవని సె • బాసని మెచ్చి జనుల్ నుతింప వై
రులఁ బరిమార్చి కీరితిని • రూఢిగ వాసికి నెక్కియుంటి వే
యిలఁబకికింప నీకు సము • లేరును గారుగ ద్వారకాపతీ.

ఉ॥ జుట్టుల ముళ్ళిడంగ మధు • సూదన! నీవతిప్రౌఢుఁడౌదు
జెట్టివి కౌరవాన్వయముఁ • జీల్చితి రాజ్యము పాండవాళికిం
దిట్టరివౌచు నిచ్చితి వ • దేగతి కోరికఁ దీర్పవేని నీ
గుట్టు జగాన నంతు యదు • కుంజర ! యింకను ద్వారకాపతీ.

ఉ॥ బూటకమాడనుమ్ము పరి • పూర్తిగ భక్తునిపల్కనమ్ము జం
జాటముఁగాదు లెమ్ము కృప • సాకుచుఁ గోరికలిమ్ము నాజగ
న్నాటకసూత్రధారివయి • సన్ ఘనమేఁ యిఁకఁగాచికొమ్ము నేఁ
జాటెదఁ జేతఁగాని పురు • షప్రపశుండని ద్వారకాపతీ.

చ॥ పరుసములాడియుంటి బహు◆భంగుల వానిని సైచి నీవు నీ
కరుణను నాపయిం బఱపి◆ కావుము నాదగు కోర్కెఁ దీర్పు మి
త్తఱి భవదీయభక్తుఁడను ◆ తామసముంచకు పుత్రుపైని నీ
నిరుపమవత్సలత్వమును◆నిండుగఁ జూపుము ద్వారకాపతీ.

ఉ॥ వేసము లేలపోయెదు వి◆వేకునిలక్షణ మద్దికాదు సే
బాసుర పోకిరీ వనరె ◆ భక్తగణమ్ములు నిన్నుఁగూర్చి సం
తోసముతోడ గొల్చెదరె ◆ తుష్టుగ నన్నుఁ గసల్ప వేన్ రసా
భాసముఁగాదె నీదుపద◆భక్తుడఁ బ్రోవుము ద్వారకాపతీ.

ఉ॥ గొల్లలయిండ్ల దూరి యదు◆కుంజర! చల్లలబుడ్డచిల్లు లీ
వల్లరిసల్పిపెట్టెదవ◆హా మొఱవెట్టుచు గొల్లలెల్ల నీ
తల్లి యశోదతోనుడువఁ◆దథ్యము కాదని కల్లలాడు నా
యల్లరి వీవ భక్తు నన◆యమ్మను జూచెదె ద్వారకాపతీ.

చ॥ రసికుఁడవౌదు భక్తు నను ◆ రక్షణసల్పిన సల్పకున్న నీ
రసికత యెట్లునిల్చును బి◆రాన నను నిందలముంచువాఁడ బెం
పెసఁగ నకీర్తివచ్చునట◆హీనముఁగాదె యటైన నీవు నా
దెసఁగృపఁజూపిప్రోవుము ను◆తించెద నే నిను ద్వారకాపతీ.

ఉ॥ బంధురవిక్రముండు తన◆బాహుబల మ్మనిఁజూపుచున్ జరా
సంధుఁడు నీపయిం గవయ ◆ సంగరమందున నోడిపాఱి నీ
బంధులఁగూడి ధైర్యమెడఁ◆బాసెడునీవెటు నన్నుఁ బ్రోతువో
కంధరదేహ నాకదియె ◆ కష్టముఁదోఁచెదు ద్వారకాపతీ.

ఉ॥ కాలునిఁబోలి యుగ్రులయి◆కారుఁ డనంగను జన్యశీలియై
కాలునుదువ్వి నీపయికిఁ ◆ గాలతురుష్కుఁడు రాఁగ నీవు న

కాలమునందు ధైర్యమువి♦కావికలై చనఁ బాఱియుంటి వి
కాలమునందు నన్నటులు♦గాచెదొ తోఁచదు ద్వారకాపతీ.

చ॥ పరుసములన్ వచించితిని ♦ భావమునందునఁ గోపమెంచ కి
ద్ధరణిని వానిఁ ద్రోయఁదలి♦దండ్రులు దేశికదైవతమ్ము లం
చరయఁగ నిన్నె నమ్మితి న♦యమ్ముగ దోసములంద్యజించి నీ
చరణయుగాబ్జసేవ నిడి ♦ సాకుము నన్నిఁక ద్వారకాపతీ.

ఉ॥ కల్లలువల్కనాఁడవు జ♦గమ్మున నిన్ దయఁజూడ నింతలోఁ
జెల్లదు కొన్నినాళ్లయినఁ ♦ జెప్పెదనంచు వచింతువేని, నే
నొల్ల విలంబనమ్మునకు ♦ నోపికపట్టుమటందు వయ్యయో
పిల్లికి నాట మూషకపు♦బిల్లకుఁ జేటగు ద్వారకాపతీ.

చ॥ అపగతకిల్బిషుండవు మ♦హాత్ముఁడ వెయ్యెడ నట్టినిన్ను నా
చపలపువాంఛఁ గూర్చి కడు♦సల్పితి నిందల వానిఁ దోసి నీ
నిపుణత నాదుకోర్కలిడి ♦ నీరజలోచన నీదుభక్తి స
త్కృపనొసంగి నన్నిఁక ను♦దేల్పుము మ్రొక్కెద, ద్వారకాపతీ.

ఉ॥ ఆలనుగాచువాఁడ, నయ♦మారెడు గొల్లలజోడుకాఁడ నిం
డాలములోని ప్రోడ, యవు♦రా బొలిగద్దను నెక్కువాఁడ యే
కాలము బత్తులన్ మిగులఁ ♦ గాచెదు వేల్పులఱేనిఱేఁడ, స
న్నాలనసల్పు నల్లగొల♦వాఁడ, నుతించెద, ద్వారకాపతీ.

ఉ॥ అన్నులమిన్న ద్రోవది స♦భాంతరమందున మానభంగ మా
తెన్నునఁ గౌరవుల్ సలుప ♦ దిక్కటలేకను నిన్ను వేడ, బ్ర
చ్ఛన్నత నక్షయమ్మని ప్ర♦శస్తత వల్వలొసంగి ప్రోచు సం
పన్నుఁడవీవు, దీను ననుఁ ♦ బాలనసేయవె, ద్వారకాపతీ.

చ॥ నిపుణతవిద్యఁ జెప్పు గురు♦నిం గురుదక్షిణఁగోరుమన్న సాం
దిపుఁడుసముద్రగామిసుతుఁ♦దెచ్చియొసంగుమటన్న బ్రీతిఁగా
లు పురికినేగి బాలకు బ♦లుండవునై కొనితెచ్చియెంతో నీ
కృప సుతుదేశికోత్తముస ♦ కిచ్చుచుఁ దన్పితి,ద్వారకాపతీ

ఉ॥ కోకలువిప్పి యొడ్డునను ♦ గుప్పలువెట్టుచు గోపికాంగనల్
తేఁకువమీఱి నీరమున ♦ లీలలనాడెడువేళఁ జీరలన్
వీఁకను ముచ్చిలించి, కడు ♦ వేగ, నమేరువునెక్కి డాఁగ, నా
ళీకముఖుల్ కనుంగొని, చ♦లింపఁగ వారికి జ్ఞానబోధ మ
స్తోకతఁ జల్పినట్టి నిను ♦ స్తోత్రముఁ జేసెద ద్వారకాపతీ.

చ॥ నలువమొదల్ సమస్త జ♦నమ్మునయందునునిల్చియుందు నీ
చెలిమి చరాచరమ్ములగు ♦ జీవులకెంతయొ జీవనమ్ము నీ
విలసనమెల్ల ప్రాణులకు ♦ విశ్రుత తేజము, నన్నుఁ బ్రోవఁగా
దలఁపమిపెద్దలోపమిది ♦ తథ్యము తథ్యము, ద్వారకాపతీ.

చ॥ దురమున హస్తియమ్మకరి♦తోడను బోరొనరించుచున్న న
త్తఱి కరిరాజుడస్సి వర♦దా! పరమేశ్వర! కావుమంచు నీ
చరణములన్ భజింప వడిఁ♦జక్రముచే మకరిన్ వధించి స
త్కరుణను సామజేంద్రునిలఁ♦గాచితి వెంతయు ద్వారకాపతీ.

ఉ॥ చుట్టమె హస్తిరాజు మధు♦సూదన యావిధిబ్రోచి నీవు చే
పట్టితివల్లె భక్తు ననుఁ ♦ బాలన సల్పుము సల్పవేని నీ
గుట్టును బైటఁబెట్టెదను ♦ గొబ్బున నిందల లోకమందు నీ
కట్టులు రట్టు భక్తుని ర♦యమ్మునఁ బ్రోవుము ద్వారకాపతీ.

చ॥ పరుఁడనె భక్తునన్నుఁ బరి♦పాలన సల్పిన పాపమొక్కొ నీ
కరుణను భక్తులన్ మునుపు♦గాచితి వంటదికల్ల సుమ్ము ని
బ్బరముగ నీవు పల్కుమటు♦పాడియె పక్షముఁ బూనన్యాయమే
పరువుగాచికొమ్ము ననుఁ♦ బాలన సల్పక ద్వారకాపతీ.

ఉ॥ పేదవె నన్నుఁ బ్రోవఁగ వి♦వేచన భక్తునిఁ గావరాదె సం
వాద మదేల నాకడ ధ్రువంబుగ నండ ఘటిల్లఁ జాలు నీ
పాదయుగంబె దిక్కు పెఱ♦వారినిఁ గోరను బ్రోవకున్న నిన్
గాదనిపింతు భక్తజన♦కాండము సన్నిధి ద్వారకాపతీ.

ఉ॥ క్రూరపుజింతఁ గంసుఁ డతి♦కోపమునన్ నినుఁజంపనెంచి యా
క్రూరుని నీకుఁగాఁ బనుపఁ♦గూరిమి నాతనిఁగూడివచ్చు న
ద్దారిని నీ స్వరూపము హి♦తమ్ముగ నీటను నీవుచూపి య
క్రూరుఁడె యాతఁడంచతని♦కోర్కులొసంగితి ద్వారకాపతీ.

ఉ॥ బోటియశోద నీదు నడు♦మున్ బిగిత్రాటను ఱోటఁగట్ట నీ
వాటల మద్దిచెట్లనడి♦యాటల ఱోటను దారుచుండ జం
ఝ్ఝాటన పాటవోన్నతిని♦సాలయుగమ్ము విఱుంగ శాపము
చ్ఛాటనగాఁగ వారికి ని♦జాకృతు లిచ్చితి ద్వారకాపతీ.

చ॥ తరువుల శాప మావిధి ము♦దమ్ముగ నీవతివేగఁ ద్రుంచి నీ
కరుణ నిజాకృతుల్ వడయఁ♦గా నొనరించితి నిన్నుఁగొల్వ న
ట్లరయ భవత్పదమ్ములన♦యమ్ముగఁ గొల్చెడి భక్తినిచ్చి నా
దురితములం దొలంచి ననుఁ♦దుష్టినిఁ బ్రోవవె ద్వారకాపతీ.

ఉ॥ పాతకి కంసుఁడెంతయు న♦పాయము నీ కొనరింపనెంచి యా
పూతనఁ బంపఁ జన్గవను ♦ బూరితిగాను విసమ్ముఁ దాల్చి య

న్నాతి బిరానవచ్చి కరు♦ణం జనుబాలిడ దుష్టయైన య
ప్పూతనఁజంపి దానికిని ♦ మోక్షమొసంగితి ద్వారకాపతీ.

చ॥ కపటమొనర్చి నిన్ దునుమఁ♦గాఁదలపోసిన చెట్టఁగాను నే
నెపమిడి చన్గవన్ విసము♦నింపి యొసంగిన దుష్టఁగాను ఘో
రపుఁ బెనుమంటలం బఱపి♦ప్రాణముఁదీయఁ దలంచుచిచ్చుగా
నపరిమితప్రసాదమున♦నాత్మభటుంగను ద్వారకాపతీ.

ఉ॥ ఎంతయునాయసమ్ముగ్రహి♦యించిదఱిన్ వడిఁజేర్చునాయయః
కాంతము రీతిగా సతతముఁ♦గల్మషుఁడైనఁ ద్వదీయచింతనం
బింతయొనర్ప భక్తుని గ్రహింపుచు వానియఘమ్ముఁద్రుంచి నీ
చెంతకుఁ జేర్తువంట నయ♦శీలతఁ బ్రోచుచు ద్వారకాపతీ.

చ॥ తఱియిది వాసుదేవ! ననుఁ♦దన్పుట కెంతయుఁదాళజాల నీ
చరణసరోజయుగ్మపువి♦శంకటభక్తిని నా కొసంగి నా
దురితములం దొలంచి పరి♦తుష్టిగ నిన్ను భజించునట్లు నీ
కరుణను భక్తు నాపయిని♦గాఢముగా నిడు ద్వారకాపతీ.

ఉ॥ దోసము లేని యంబరిషుఁ♦దోరపు భక్తిఁ బరీక్షసేయ దు
ర్వాసుఁడువచ్చియావ్రతము♦భంగమొనర్పఁగనెంచనాతనిం
గాసిలఁ జేసి యానృపతిఁ♦గాచి ముదంబిడునట్లె నన్ను నీ
దాసుని దోషదూరునిగఁ♦దద్దయుఁ జేయుము ద్వారకాపతీ.

చ॥ మడువున నున్కిగా నిలిచి♦మారుతభోక్త సమస్తజీవులం
గడఁక విషాగ్నికీలలను ♦ గాల్పఁ దదీయశిరః ప్రదేశమం
దడుగులువెట్టిత్రొక్కఁగఁ ద♦దంగన లెల్లరు వేడ వారికిం
గడుఁ బతిభిక్ష పెట్టితివి♦కాదె ముదమ్మున ద్వారకాపతీ.

ఉ॥ ఫుల్లసరోజనేత్ర! పరి♦పూర్ణజలాంబుదగాత్ర శాంభవీ
వల్లభమిత్ర! లోకనుతి♦పాత్ర! మహోఘలతాలవిత్ర! స
ద్ధల్లకపత్ర చిత్రతర♦దామవిదర్భసుతాకళత్ర! రా
జిల్లెడు త్వత్కృపారస ము♦జిందవె నాపయి ద్వారకాపతీ.

చ॥ ఖగపతివాహ స్నిగ్ధఘన♦కాంతిసముజ్జ్వల నీలదేహ ప
త్త్రిగన[illegible]థాధిరోహ భుజ♦దర్పితదైత్యవనప్రదాహ స
న్నిగమసమూహసంస్తుత వి♦నిర్మలపాదజనిప్రవాహ భ
క్తగణ సుపర్వమాహా! నను♦దారకుఁబ్రోవవెద్వారకాపతీ.

ఉ॥ సాంద్రయశోవిశాల గుణ♦జాల సుశీల కృపాలవాల ని
స్తంద్రసువర్ణచేల ముని♦సత్తమచిత్తనివాసఖేల మా
నీంద్రసురారికాల ఘన♦నీల వినీలకపోల నాకవా
సేంద్రముఖప్రపాల నను ♦ నిత్తఱిఁ బ్రోవవె, ద్వారకాపతీ.

చ॥ స్మరహరమిత్ర పంకరుహ♦శాత్రవభాస్కరయుగ్మనేత్ర సు
స్థిరనుతిపాత్ర భక్తజన♦చిత్తవిసర్పితపంకమిత్ర వి
స్ఫురితసువర్ణనేత్ర భవ♦మోచనసూత్ర రమాకళత్ర యం
బరవితతాతపత్ర ననుఁ ♦ బాలనసేయవె ద్వారకాపతీ.

ఉ॥ యాదవవంశదీప కరు♦ణాంచితదివ్యకలాకలాప వి
చ్ఛేదితభక్తతాప పరి♦శీలితపుణ్యజనానులోప స
మ్మోదితభవ్యరూప పరి♦పూరితపాండవరక్షణానుసం
పాదితవిశ్వరూప ననుఁ ♦ బాలన సేయవె, ద్వారకాపతీ.

చ॥ సరహితరథ్యచోదక జ♦నార్దననామక భక్తచిత్తపం
జరనిలయస్థభవ్యశుక ♦ సజ్జనపోషక మోక్షదాయకా

తరణినిశాకరాంబక కృ♦తఘ్నవినాశక దైత్యకాననో
త్కరదహనప్రపావక స♦తమ్మును బ్రోవవె ద్వారకాపతీ.

చ॥ పరమపవిత్రనామ యదు♦వంశపయోనిధిపూర్ణసోమ సం
గరరిపుభీమ భక్తజన♦కాండమనోరథపూర్ణకామ ము
ష్కరభుజవిక్రమక్రమని♦శాచరగర్వవిరామ చంద్రభా
స్కరనయనాభిరామ నిను ♦ సన్నుతిఁ జేసెద ద్వారకాపతీ.

ఉ॥ గోపకులాగ్రగణ్య రణ♦కోవిదపణ్యా యగణ్యపుణ్య సాం
దీపిశరణ్యపణ్య కమ♦నీయపదాంబుజజాతపుణ్య దు
ష్పాపమహాపరాక్రమప♦రాజితపుణ్యజనేడ్వరేణ్య స
త్యాపరిహాసపణ్య కృపఁ ♦ దన్పుము నన్నిఁక ద్వారకాపతీ.

చ॥ నిరుపమతేజ భక్తగణ♦నీయ సుభక్తినియుక్తపూజ సం
గరకరిరాజమానసవి♦కాసవరామరభూజ పూతస
చ్చరణసరోజసంజనిత♦శైవలినీపరిపూత దేవతా
సరససమాజ భక్తు నను ♦ సాకవె నీకృప ద్వారకాపతీ.

ఉ॥ బాలశశాంకఫాల యదు♦వంశనృపాల సువర్ణచేల స
మ్మేళితవార్ధిఖేల గుణ♦మేదుర సజ్జనపాల భానుసం
పాలనరత్నకుండల వి♦భాధివిభాసికపోల బాల స
చ్ఛీల యశోవిశాల ననుఁ ♦ జేర్పుము నీకృప ద్వారకాపతీ.

చ॥ సరసిజపత్రలోచన వి♦చారవినాశన నందనందనా
కరధృతశంఖచక్రవర♦ఖడ్గగదాఘన భక్తచందనా
సురుచిరలోకవందన వి♦శుద్ధమనోధనమానికుర్దనా
దురితవిమర్దనా కరుణ♦తో ననుఁ గావవె ద్వారకాపతీ.

ఉ॥ సూనృతభాష నీలఘన♦సుందరవేష యశోవిశేష సు
జ్ఞానమహావిభూష వర♦కౌస్తుభసన్మణికాంతిపూష సం
ధానిత సర్వభక్తవర♦దానకతోష యశేషలోకదు
ర్మానితభూరిదోష నను ♦ మన్పుము నీకృప ద్వారకాపతీ.

చ॥ దురితవిదూర భక్తజన♦తుష్టకృపాపరిపూర సారవి
స్ఫురితకటాక్షధార పరి♦శోభితగోపకిశోర గోపికా
వరతరుణీవిషాదభవ♦బంధవిదార! యుదార! దుగ్ధసా
గరసువిహారధీర కృపఁ♦ గాంచుము నాపయి ద్వారకాపతీ.

ఉ॥ పాండవరక్షదక్ష సుర♦పక్షమునీడ్యబుధారిశిక్ష యా
ఖండలముఖ్యనిర్జరని♦కాయసమక్షకృపాకటాక్ష బ్ర
హ్మాండభరైకదీక్ష ♦ కలుషావృతవిష్టపముక్తిభిక్ష వే
దండ భయప్రమోక్ష ననుఁ♦దన్పవె నీకృప, ద్వారకాపతీ.

ఉ॥ గోపరిపాల కాంచనదు♦కూల సమస్తకళానుకూల వి
ద్యాపరిపాలశీల యమ♦రారివనోత్కటదావకీల సం
తాపితశత్రుజాల వర♦ధర్మనిరంతరగర్భగోళ యు
ద్దీపితగోపబాల కృపఁ ♦ దేల్పవె నన్నిఁక ద్వారకాపతీ.

చ॥ అలరెడు చంపకోత్పలము♦లాదట దండగఁ గూర్చి త్వత్పదం
బులఁ గడు భక్తి వెట్టితి ప్ర♦మోదమనంబున స్వీకరించి నీ
కలుషములెల్లఁ బాసె నిఁక ♦ గాదిలిభక్తుఁడ వైతి వంచు నా
తలపయి నీకరంబు నిడి ♦ తద్దయుఁ బ్రోవుము, ద్వారకాపతీ.

ఉ॥ తప్పులుగల్ల సామమును♦దండ్రి వచించును వెన్క దానముం
జొప్పడ సేయు భేదమును♦జూపును మీఁదఁ బయింబొనర్చు దా

నప్పుడు దండసంబు పర♦మాత్మ గురుండవు నీవె కావ నా
చొప్పునఁ బుత్రునిన్ వను వి♦శుద్ధునిఁ జేయవె ద్వారకాపతీ.

ఉ॥ నోటికి వచ్చినట్టులు ని♦ను న్నుతియించితిఁ దప్పులున్న నా
సాటిభటప్రకాండముఁ ♦ జాటక యొంటిగ నున్నయుడ్లు నా
చోటికి వచ్చి తెల్లముగఁ ♦ జూపుము దానికిఁ బ్రీతిలేనిచోఁ
జాటుగ స్వప్నమందయిన♦సల్పుము దిద్దెద ద్వారకాపతీ.

ఉ॥ ధర్మము మీఱకుండ ఫలి♦తంబున నాసఁ దొలంచి శ్రద్ధమైఁ
గర్మ లొనర్చుటే? నరసు♦ఖంబని చేసిన బోధ వింటి నా
దుర్మమతల్ త్యజించికొని♦తోఁచిన యట్లు శతంబు పద్యస
త్కర్మ మొనర్చి నాఁడ ఫలి♦తంబుఁ దలంతునె ద్వారకాపతీ.

చ॥ నెలకుఁ ద్రివృష్టి నింపి ధర♦ణిన్ వహియింపఁగ సస్యవృద్ధిగో
వులు పృథివీసురుల్ సుఖముఁ♦బొంద నిలాధిప వైరహీనమై
కలిమియుఁ జెల్మియుండ జన♦కాండముఁ దక్కిన సర్వజీవులు
జ్వలనము దమ్మునందఁ గృపఁ♦బాలనఁ జేయవె ద్వారకాపతీ.

చ॥ యువయను నేట మాధవసి♦తోత్ప్రతిపత్థిరవాసరాంతమం
దవిరళభక్తిఁ దావకప♦దాంబుజయుగ్మసదర్చ నేయ నే
ప్రవిమలపద్యపుష్పముల♦బాగుగనూటొకయొన్మిదింటి మా
ధవ యిడియుంటిఁ గొంచుమను♦దన్పవె నీకృప ద్వారకాపతీ.

సంపూర్ణము.